# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - చక్రవాకం - చాపుతాళము

తక్కువేమి మనకూ రాముం డొక్కడుండువఱకూ

ప్రక్కతోడుగా - భగవంతుడు మును
చక్రధారియై - సాకుచునుండగ ॥తక్కు॥

ముచ్చుసోమకుని - మును చంపిన యా
మత్స్యమూర్తి మన - పక్షమునుండగ ॥తక్కు॥

భూమి స్వర్గమును - పొందుగఁ గొలిచిన
వామనుండు మన - వాఁడై యుండగ ॥తక్కు॥

దశగ్రీవు మును - దండించిన యా
దశరథరాముని - దయ మనకుండగ ॥తక్కు॥

దుష్టకంసుని ద్రుంచినట్టి శ్రీ
కృష్ణుడు మనపైఁ - గృపతో నుండగ ॥తక్కు॥

నారాయణదా - సుల గాచెడి శ్రీ
నారాయణునెఱి - నమ్మియుండగ ॥తక్కు॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/